క్లుప్తంగా

భవిత కేంద్రం తనిఖీ


వివరాలు తెలుసుకుంటున్న రాములు

చిట్యాల: పట్టణంలోని భవిత విద్యావనరుల కేంద్రాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర విద్యా సహిత సమన్వయకర్త రాములు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి కేంద్రంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గీత పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చిట్యాల: జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోకల దేవదాసును దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీగా వెళ్లి చిట్యాల పోలీస్‌స్టేషన్‌లోఏఎంసీ చైర్మన్ ఆదిమల్లయ్యపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, డీసీసీ నాయకుడు పోకల దేవదాసు, సీపీఎం జిల్లా నాయకుడు జిట్ట నగేష్, బీజేపీ నాయకుడు శేపూరి రవీందర్, మేడి శంకర్, పోకల అశోక్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ నుంచి మినహాయించాలి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ శివారు, చర్లపల్లి శివారులోని వ్యవసాయ భూములను నూతన మాస్టర్ ప్లాన్‌లో ఇండస్ట్రియల్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల భూములను మాస్టర్ ప్లాన్‌లో ఇండస్ట్రియల్ జోన్ కింద పెడితే తీవ్రంగా నష్టపోతామన్నారు. వెంటనే వాటికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఊట్కూరి వెంకట్‌రెడ్డి, బొజ్జ శంకర్, కిరణ్‌కుమార్, మధుసూదన్, గట్టయ్య, కృష్ణారెడ్డి, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ : పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక పట్టణంలోని నిర్వహించిన మహాసభల్లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కుకడాల గోవర్ధన్, అధ్యక్షుడిగా నూకల జగదీష్‌చంద్ర, ప్రధాన కార్యదర్శిగా పందిరి శ్యాంసుందర్, కోశాధికారిగా ఎండీ.అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి, వనం వాణిశ్రీ, వై.సత్తయ్య, బి.లింగారెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, కార్యదర్శులుగా కోడి మల్లయ్య, టి.కౌసల్య, సిహెచ్.భిక్షమయ్య, పుణ్యమూర్తి, లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా మల్లయ్య, చంద్రారెడ్డి, కృష్ణయ్య, కృష్ణాపూర్, రేణుక, నర్సిరెడ్డి, పి.సావిత్రి, భాస్కర్ అరుణశ్రీ ఎన్నికయ్యారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా


ధర్నా చేస్తున్న నేరళ్లపల్లి గ్రామస్తులు

నల్లగొండ : నాంపల్లి మండలం నేరళ్లపల్లిలో 2005లో 200 కుటుంబాలకు కేటాయించిన స్థలాలను తమకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాజీ బహుజన సమాజ్‌పార్టీ నాయకులు ఊదరి నర్సింహ ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని చూస్తున్నారని వాపోయారు. అయితే ప్రస్తుతం గ్రామ కార్యదర్శి, సర్పంచ్ భర్త పెద్దులుతోపాటు బోయ చంద్రయ్యలు రుణాలు ఇప్పిస్తామని పేపర్‌పై సంతకాలు తీసుకున్నారని, ఆతర్వాత వాటిపై ఇండ్ల స్థలాలు వద్దని రాసి ఇచ్చినట్లు వారే రాసుకొని ఆ స్థలంలో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నారని తెలిపారు. అధికారులు విచారణ జరిపి పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను తిరిగి వారికే అప్పగించాలని కోరారు.

పేదల భూములు లాక్కోవడం సిగ్గుచేటు

2005లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను అక్రమంగా లాక్కొని క్రీడా ప్రాంగణానికి కేటాయించడం సిగ్గుచేటని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊదరి సైదులు విమర్శించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుట్రపూరితంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ప్లాట్లను సర్పంచ్, ఎంపీటీసీల ప్రోద్బలంతో లాక్కున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పంబాల అనిల్ కుమార్ , ఆందోజు శంకరాచారి, దున్న లింగస్వామి, నరసింహ పాల్గొన్నారు.

టాప్రా జిల్లా గౌరవాధ్యక్షుడిగా గోవర్ధన్

చిట్యాల: నకిరేకల్‌లో జరిగిన టాప్రా(ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) జిల్లా కార్యవర్గ సమావేశంలో చిట్యాల పట్టణానికి చెందిన కుకుడాల గోవర్ధన్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సోమవారం ప్రకటనలో తెలిపారు.

కల్వర్టుల మరమ్మతులు మరిచారా ?

- పాతికేళ్ల క్రితం నిర్మాణాలు
- నెలల తరబడి పారుతున్న నీరు
- ప్రమాదపు అంచున ప్రయాణాలు


శివన్నగూడ- అంతంపేట గ్రామాల మధ్య దెబ్బతిన్న కల్వర్టు


శివన్నగూడ - ఇందుర్తి గ్రామాల మధ్య పాకురు పట్టిన కల్వర్టు

మర్రిగూడ : ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లే బీటీ దారుల గుండా వర్షపు నీరు ప్రవహించే ప్రాంతాల్లో పాతికేళ్ల క్రితం కల్వర్టుల నిర్మాణాలు చేపట్టారు. ఆ కల్వర్టులు రోడ్డు కంటే దిగువుగా ఉండడం, కింది భాగం నుంచి గూనలు వేయడం మరిచారు. దీంతో ఆ వర్షపు నీరంతా వర్షాకాలం మొదలుకొని ప్రస్తుతం కూడా నిత్యం కల్వర్టుల పైనుంచి ప్రవహిస్తుండడంతో అవి పూర్తిగా దెబ్బతినడం, పాకురు ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు.

ఒకే గ్రామం రెండు కల్వర్టులు

మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడ నుంచి అంతంపేటకు వెళ్లే దారిలో శివన్నగూడ గ్రామ సమీపాన ఉన్న కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. దాదాపు ఈ ఏడాది 6నెలల నుంచి వర్షపు నీటితోపాటు ఇటీవల ఊరుడు నీరు కూడా ప్రవహిస్తుంది. వరద ఉధృతి ఎక్కువ ఉన్న సమయంలో కల్వర్టు 80శాతం దెబ్బతింది. కొంతభాగం మాత్రమే ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేందుకు అనుకూలంగా ఉంది. అదనపు వాహనాలు ఆ దారి గుండా ప్రయాణిస్తే ఎక్కడ ఎంత లోతు ఉందో అర్థంకాని పరిస్థితి దాపురించింది. అధిక గుంతలు ఏర్పడిన చోట గుర్తించేందుకు గ్రామస్తులు రాళ్లను ఏర్పాటు చేశారు.

ఇందుర్తికి వెళ్లే దారిలో.....

శివన్నగూడ నుంచి ఇందుర్తి, నామాపురం గ్రామాలకు వెళ్లే దారిలో కూడా మరో కల్వర్టు ఉంది. ఈ కల్వర్టు నిర్మాణానికి కూడా గూనలు ఏర్పాటు చేయకపోవడంతో కల్వర్టు కింది భాగం పూర్తిగా దెబ్బతింది. పెద్ద వాహనం వచ్చినప్పుడు ఈ కల్వర్టు ఎప్పుడు కుంగిపోతుందోనని ఇరు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం నీరు ప్రవహిస్తుండడంతో అధికంగా పాకురు పేరుకునిపోయి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నీరు ఒకే గ్రామం నుంచి రెండు కల్వర్టుల మీదుగా ప్రవహించి కనగల్ మండలం వాగుకు చేరుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామానికి సైతం రంగారెడ్డి జిల్లా బోడకొండ గుట్టల ప్రాంతాల నుంచి నీరు వస్తున్నట్లు సమాచారం.

నిత్యం ప్రమాదాలు

అధికంగా పాకురు చేరడంతో ద్విచక్ర వాహనదారులు దాదాపు పది మందికి పైగా ప్రమాదానికి గురై కాళ్లు, చేతులు విరిగి చికిత్స పొందుతున్న సందర్భాలు అనేకం. నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రమాదానికి గురై కాలు విరిగింది. కొట్టాల పాఠశాల ఉపాధ్యాయులు ఈ కల్వర్టు వద్ద కింద పడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. నామాపురం పాఠశాల ఉపాధ్యాయులు కిందపడి గాయాలపాలవుతున్నారు. ఇందుర్తి, శివన్నగూడ గ్రామాలకు చెందిన అనేక మంది ఈ కల్వర్టు ప్రమాదానికి గురైన వారే. కొన్ని సందర్భాల్లో ఇందుర్తి గ్రామస్తులు శివన్నగూడకు చేరుకోవాలంటే ప్రమాదం జరుగుతుందేమోనని భయపడి సరంపేట మీదుగా వస్తున్నారు. శివన్నగూడ గ్రామస్తులు నల్లగొండకు చేరుకోవాలంటే శివన్నగూడ- ఇందుర్తి గ్రామాల కల్వర్టును దాటాల్సిందే. చౌటుప్పల్‌కు వెళ్లాలంటే శివన్నగూడ- అంతంపేట కల్వర్టును దాటాలి. ఏండ్ల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ఆ గ్రామాల ప్రజలతోపాటు ప్రయాణికులను ప్రమాదాలకు గురికాకుండా కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనాదారులు కోరుతున్నారు.

గూనలు ఏర్పాటు చేయాలి



గ్రామానికి చెందిన అనేక మంది ఆ కల్వర్టు వద్ద జారిపడి ప్రమాదానికి గురయ్యారు. రాత్రి సమయంలో గ్రామానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. సరంపేట మీదుగా వెళ్లాల్సి వస్తుంది. కల్వర్టుకు గూనలు వేసి మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నుంచి ప్రయాణికులను కాపాడాలి.

– ఏరుకొండ అబ్బయ్య, ఇందుర్తి

ప్రమాదాలు జరుగుతున్నా..



ఈ కల్వర్టుల వద్ద అనేక మంది ప్రమాదానికి గురైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేరెందుకు. దాదాపు పాతికేళ్ల క్రితం వేసిన కల్వర్టుల పూర్తిగా చెడిపోయి ఉన్నాయి. తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

– లపంగి సురేష్, శివన్నగూడ

అనుమతులు రాగానే..

అంతంపేట- శివన్నగూడ బీటీరోడ్డుకు అనుమతులు రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే పనులు చేపడ్తాం. శివన్నగూడ- నామాపురం రోడ్డుకు అనుమతులు వచ్చాయి కాని పనులు ప్రారంభించలేదు. ఇటీవల ఎమ్మెల్యే కూడా శివన్నగూడ - అంతంపేట గ్రామాల మధ్య కల్వర్టును పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.

– యశ్వంత్, పీఆర్ ఏఈ

'కంటి వెలుగు' కేంద్రాల తనిఖీ


వైద్యులతో మాట్లాడుతున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని కంటి వెలుగు శిబిరాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి తనిఖీ చేశారు. కంటి వెలుగు శిబిరాలలో ఏర్పాట్లను పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తాగు నీరు, మరుగు దొడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డుల్లోని ప్రజలందరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈ అశోక్‌కుమార్, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు మూర్తుజాఅలీ, సురిగి శంకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు తెలంగాణలోనే..

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నార్కట్‌పల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : కంటి వెలుగు పథకం ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే విధంగా సంబంధిత అధికారులు ప్రచారం చేయాలని అన్నారు. గోపాలయపల్లి గ్రామ పంచాయతీ భవనానికి రూ.20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, తహసీల్దార్ మురళిమోహన్, సర్పంచ్ గోసుల భద్రచలం, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, డాక్టర్ సార సూల్తాన , సీఎచ్ఓ బడుగు శ్రీరాములు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ యాట సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ ముత్యాలు,వార్డు సభ్యులు ఉన్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

కట్టంగూర్ : పదవ తరగత పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జెడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం(స్నాక్స్) కోసం రూ.10వేలను హెచ్ఎం ఆర్ జ్యోతికి అందజేసి మాట్లాడారు. జెడ్పీటీసీ స్ఫూర్తితో దాతలు ముందుకొచ్చి విద్యార్థులకు సాయం చేయాలని హెచ్ఎం కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంద, సునిత, పద్మావతి, లోహిత్, రాజేందర్, విజయ్, చిన్ని శ్రీనివాస్, బాలరాజు, సుజాత, నీరజ, నాయకులు నకిరేకంటి నర్సింహ, మార్త వెంకట్‌రెడ్డి, చింత నాగార్జున, పరమేష్, మహేష్, పాలయ్య, లింగయ్య ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని సీఎం కేసీఆర్‌ను కలిసినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

ఆన్‌లైన్‌లో మాత్రమే ఇసుక విక్రయించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ట్రాక్టర్ల ఓనర్స్

రామగిరి(నల్లగొండ): ఇసుక విక్రయాలు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేపట్టాలని ఇసుక ట్రాక్టర్ యజమానులు డిమాండ్ చేశారు. మాన్యువల్ విధానంలో ఇసుక విక్రయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్‌ల వే బిల్ విధానం ద్వారా అనేక అక్రమాలు జరుగుతున్నాయని, తద్వారా ఇసుక ట్రాక్టర్ యజమానులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఆన్‌లైన్ విధానం సరిగా జరగకపోవడం వల్ల నెలకు కనీసం మూడు ట్రిప్పులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇసుక ట్రాక్టర్ యజమానులు ఎమ్.శేఖర్, ఎస్‌కె.అజీజ్‌పాషా, కె.సైదులు, జి.మహేష్, డి.శ్రీను, వై.కిష్టయ్య, వి.సత్తయ్య, వై.యాదయ్య, బి.యాదగిరి, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

• అ'పూర్వ' సమ్మేళనం



నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం హైస్కూల్‌లో 1989–90 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో బోడ వెంకన్నగౌడ్, అహ్మద్, చిక్కుల శంకరయ్య, పెద్దులు, ఈటల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమాదేవి ఉన్నారు. –నార్కట్‌పల్లి

అధికారులు జవాబుదారీగా ఉండాలి

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చండూరు : అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ఎప్పటికప్పుడు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన చండూరు మండల సర్వసభ్య సమావేశం నుద్దేశించి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గం అభివృద్ధిలో వేగం పుంజుకుంది..ఇదే తరహాలో అధికారులు స్పీడు పెంచుకోవాలన్నారు. సమావేశాలకు ప్రజా ప్రతినిధులు విధిగా హాజరుకావాలని అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. ఉప ఎన్నికల తర్వాత నియోజక వర్గానికి సుమారుగా 120కోట్లకు పైగా అభివృద్ధి నిధులు మంజూరు కాగా ఇందులో చండూరు మండలానికి రూ.11 కోట్ల వరకు మంజూరు చేయించినట్లు తెలిపారు.

వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

చండూరు మండల సర్వసభ్య సమావేశం రెండు గంటలకు పైగా కొనసాగింది. ఎమ్మెల్యే ప్రశ్నలు అధికారులకు చెమటలు పట్టించాయి. గ్రామాల్లో కరెంటు స్తంభాలను నాటకుండా చండూరు విద్యుత్ కార్యాలయం ముందు నెల రోజులుగా వృథాగా పడేయడంపై ఎమ్మెల్యే సంబంధిత ఏఈ శ్రీనివాసారావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. అనేక గ్రామాల్లో మిషన్ భగీరథ, బోరు నీటికి ఒకే ట్యాంకు ద్వారా నీరు సరఫరా చేయడం మూలంగా తాగలేక పోతున్నామని ఫిర్యాదులు వస్తున్నాయని..నెల రోజుల్లో చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

మరమ్మతు పనులు ప్రారంభం

మండల పరిషత్ కార్యాలయం మరమ్మతు పనులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, వైస్ ఎంపీపీ మందడి నర్సింహారెడ్డి, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, తహసీల్దారు గణేష్ పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి


చిట్యాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గుండెబోయిన సైదులు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి ఆ పాఠశాల హెచ్ఎం గోగికార్ మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో గుండెబోయిన సైదులు, కడారి సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీను, గుండెబోయిన శ్రీను, నామని శ్రీను, కొల్లోజు శ్రీకాంత్, కొత్తూరు రాము, సాగర్ల మహేష్, రాధారపు గిరి, కొత్తపల్లి యాదయ్య పాల్గొన్నారు.

అనాథ పిల్లల కోసం ప్రత్యేక చట్టం తేవాలి

నల్లగొండ టౌన్ : అనాథ పిల్లల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణాత్మకమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దుబ్బాక నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు . సోమవారం పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో 4 కోట్ల మంది అనాథ పిల్లలు ఉన్నారని, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఆడపు నాగార్జున జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్, పందుల సైదులు, పుణ కైలాస్ నేత, జనార్దన్, శంకర్, ఏడుకొండలు, శ్రీను, కట్టెల శివకుమార్, వినోద్‌కుమార్, సైదులు, నర్సింహ, కమలమ్మ, రవీందర్, గోపాలకృష్ణ, సుజాత, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ

కట్టంగూర్ : బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన బేటీబచావో బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అమృతయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, నరేష్, అంగన్‌వాడీ టీచర్స్ భిక్షమమ్మ, పద్మ, వసంత, హుస్సేన్ ఉన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి పూజలు


వాసవీ భవన్‌లో పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ గావించిన రోజు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్ గాంధీ పార్కులో పంచామృతాభిషేకములు, ఫలాభిషేకములు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు యామ మురళి, కోటగిరి దైవాదీనం, నల్లగొండ శ్రీనివాస్, వనమా రమేష్, తోట సంపత్ కుమార్, నూనె కిషోర్, గోవిందు బాలరాజు, గజవెల్లి సత్తయ్య, బండారు సురేష్,నల్లగొండ అశోక్, మిరియాల మహేష్,వందనపు వేణు, ఓరుగంటి పరమేష్ పాల్గొన్నారు.

శ్రీ రామకోటి దేవాలయంలో..

పట్టణంలోని శ్రీ రామకోటి స్తూప దేవాలయంలో కూడా శ్రీ వాసవీ మాత మూల విరాట్, ఉత్సవ విగ్రహానికి సామూహిక పంచామృతాభిషేకములు, అష్టోత్తర పూజలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ముఖ్య సలహా దారుడు ఎస్.రాజేశ్వర్‌రావు, అర్రూరు సత్యనారాయణ,48వ వార్డు కౌన్సిలర్ యామ కవితా దయాకర్, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, బండారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన పేయింటింగ్ పోటీలు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ కేంద్రీయ విద్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు పేయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 7 సీబీఎస్ పాఠశాలలు, 2 ప్రభుత్వ పాఠశాలలు, మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయంకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి 5 గురు విజేతలకు సర్టిఫికెట్లను, స్వాతంత్ర సమరయోధుల పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మినీ ముల్లత్, జూరీ మెంబర్లు శ్రవణ్ శ్రీరామ్, అంజ్యానాయక్, రవికుమార్, శంకర్, బేగ్, జోస్ కుమార్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

చండూరు : ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మేకల సాగర్ రెడ్డి కోరారు. ఆయన సోమవారం చండూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే 15 రోజుల్లో మున్సిపాలిటీలో 100 పడకల ఆస్పత్రి , చండూరును రెవెన్యూ డివిజన్‌గా మారుస్తాననే మాట ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామన్నారు. కార్యక్రమం రఫీక్, భాస్కర్ సాగర్, సోము లింగస్వామి, భూషిపాక శంకర్, కర్నాటి శ్రీనివాస్, గంటెకంపు అశోక్, జావీద్, బొమ్మకంటి శేఖర్, గణేష్, వంశీ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యం


పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శాలిగౌరారం: తెలంగాణ అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయడమే బీఆర్‌ఎస్‌పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. మండలంలో సోమవారం వల్లాలలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన భూపతి అండాలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక

మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, తేజస్వీ, మురళి, సర్పంచ్ ఇంతియాజ్, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఎమ్మెల్యే హామీ

మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన దివ్యాంగుడు రవితేజకు సొంత ఖర్చులతో మూడు చక్రాల ఎలక్ట్రికల్ చార్జింగ్ సైకిల్, డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు. దివ్యాంగుడు తన గోడును ఎమ్మెల్యేకు విన్నవించగా పై విధంగా స్పందించారు.

వివాహ ఖర్చులకు ఆర్థికసాయం

నల్లగొండ రూరల్ : వివాహ ఖర్చుల కోసం దివ్యాంగురాలికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు బీపంగి సుహాసిని కోమటిరెడ్డికి సోమవారం ఫోన్ చేసి వివాహానికి సాయం చేయాలని కోరింది. వెంటనే స్పందించిన ఆయన రూ.25 వేలు నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ద్వారా కుటుంబ సభ్యులకు అందజేయించారు. ఈ సందర్భంగా సుహాసిని తల్లిదండ్రులు ఈదమ్మ–కాశయ్యలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగూరి యశోద, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న జెడ్పీటీసీ

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

నార్కట్‌పల్లి : నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలో 33 మంది లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. నిరుద్యోగ యువత స్వశక్తితో ఎదగాలని సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, సర్పంచ్‌లు బింగి కొండయ్య, బోడ ఎల్లమ్మ శ్రీను, సుధాకర్, వెంకన్న, పరమేష్ ఉన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

నార్కట్‌పల్లి : విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుమ్మలబావి గ్రామంలో రేగట్టె దినేష్ కుమార్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఉప సర్పంచ్ దోనాల శంకర్‌రెడ్డి, వార్డు సభ్యులు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న మల్లికార్జున్‌రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా


నివాళులర్పిస్తున్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తానని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని మెళ్లదుప్పలపల్లి గ్రామానికి చెందిన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పరి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పోలె వెంకటాద్రి, వెంకన్న యాదవ్, సైది రెడ్డి, కంచర్ల శ్రవణ్ గౌడ్, సిద్దు, సైదులు, రవి, ప్రవీణ్, మహేష్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.